Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 14] AMARAVATI, FRIDAY, 19th SEPTEMBER, 2025.**

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th September, 2025.

### L. A. Bill No. 14 of 2025

**A BILL FURTHER TO AMEND THE FACTORIES ACT, 1948 IN ITS APPLICATION TO THE STATE OF ANDHRA PRADESH.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-sixth Year of the Republic of India as follows : -

Short title and commencement.

**1.** (1) This Act may be called the Factories (Andhra Pradesh Amendment) Act, 2025.

(2) It shall come into force on such date as the State Government may, by notification, in the Andhra Pradesh Gazette, appoint.

Amendment of section 54.

**2.** In the Factories Act, 1948 (here in after referred to as the Principal Act), in section 54, the following shall be substituted, namely :-

"Subject to the provisions of section 51, no adult worker shall be required or allowed to work in a factory for more than Ten hours in any day. Provided that subject to the previous approval of Chief Inspector, the daily maximum specified in this section may be exceed in order to facilitate the change of shifts".

Amendment of section 55.

**3.** In sub-sections (1) and (2) of the section 55 of the Principal Act, the following shall be substituted namely:-

(1) the periods of work of adult workers in a factory each day shall be so fixed that no period shall exceed six hours and that no worker shall work for more than six hours before he has had an interval for rest of at least half an hour.

(2) Omitted.

Amendment of section 56.

**4.** In the Principal Act in section 56, the following shall be Substituted, namely:-

"The periods of work of an adult worker in a factory shall be so arranged that inclusive of his intervals for rest under section 55, they shall not spread over more than twelve hours in any day.

Provided that the Chief Inspector may, for reasons to be specified in writing, increase the spread over up to thirteen hours".

Amendment of section 59.

**5.** In sub-section (1) of the section 59 of the Principal Act, the following shall be substituted, namely:-

(1) Where a worker works in a factory for more than ten hours in any day or for more than forty-eight hours in any week, he shall, in respect of overtime work, be entitled to wages at the rate of twice his ordinary rate of wages.

Amendment of section 64.

**6.** In sub-section (4) of the section 64 of the Principal Act, the following shall be substituted, namely:-

(4) In making rules under this section, the state Government shall not exceed, except in respect of exemption under clause (a) of sub-section (2), the following limits of work inclusive of overtime:-

(i) the total number of hours of work in any day shall not exceed twelve;

(ii) the spread over, inclusive of intervals for rest, shall not exceed thirteen hours in any one day;

Provided that the state Government may, in respect of any or all of the categories of workers referred to in clause (d) of sub-section (2), make rules prescribing the circumstances in which, and the conditions subject to which, the restrictions imposed by clause(i) and clause (ii) shall not apply in order to enable a shift worker to work the whole or part of a subsequent shift in the absence of a worker who has failed to report for duty:

(iii) the total number of hours of work in a week including overtime, shall not exceed sixty:

(iv) the total number of hours of overtime shall not exceed one hundred and forty four (144) for any one quarter.

**7.** In sub-section (2) and (3) of the section 65 of the Principal Act, the following shall be substituted, namely,- Amendment of section 65.

(2) The state Government or, subject to the control of the state Government, the Chief Inspector, may by written order exempt, on such conditions as it or he may deem expedient, any or all of the adult workers in any factory or group or class or description of factories from any or all of the provisions of sections 51, 52, 54 and 56 on the ground that the exemption is required to enable the factory or factories to deal with an exceptional pressure of work.

(3) Any exemption granted under sub section (2) shall be subject to the following conditions, namely

(i) the total number of hours of work in any day shall not exceed twelve;

(ii) the spread over, inclusive of intervals for rest, shall not exceed thirteen hours in any one day;

(iii) the total number of hours of work in any week, including over time, shall not exceed sixty;

(iv) No worker shall be allowed to work overtime, for more than seven days at a stretch and the total number of hours of overtime work in any quarter shall not exceed one hundred and forty-four.

Explanation : in this sub section "quarter" has the same meaning as in sub section (4) of section 64.)

Amendment of section 66.

**8.** In sub-section (1), in clause (b) of the section 66 of the Principal Act, the following shall be substituted, namely,-

**(i)** (1) (b) Women shall be entitled to be employed in the factories during night before 6 a.m and beyond 7 p.m in any day subject to the following conditions namely:-

(i) the consent of women employees shall be taken;

(ii) No women shall be employed against the maternity benefit provisions laid down under the Maternity Benefit Act;

(iii) adequate transportation facilities shall be provided to women employees to pick-up and drop such employee at her residence;

(iv) the workplace including passage towards conveniences or facilities concerning toilet, washrooms, drinking water, entry and exit of women employees should be well-lit and shall be kept under CC Camera surveillance;

(v) the toilet, washroom and drinking facilities should be near the workplace where such women employees are employed;

(vi) the provisions of "The Sexual Harassment of Women at workplace (Prevention, Prohibition and Redressal) Act, 2013" (Act No. 14 of 2013) as applicable to the establishments, shall be complied with;

(vii) any other safety and Security measures as may be notified by the State Government from time to time.

(ii) sub-section (2) and (3) shall be omitted.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Factories Act, 1948 is a central legislation enacted with an objective of ensuring the safety, health and welfare of the workers employed in factories. This Act has been amended several times basing on the changes in manufacturing practices, hazardous nature of manufacturing areas, changes in demographic pattern of employment, ratification of International Labour Organisation (ILO) conventions, Judicial orders, demand from industry, recommendations of DIPP to enable Ease of Doing Business etc.

A meeting was held between the Secretary (Coordination), Cabinet Secretariat, Government of India and Government Andhra Pradesh and concerned Department from Government of Andhra Pradesh on reducing compliance burden and de-regulation. During the meeting Government of Andhra Pradesh informed on these amendments in line with the latest Labour Reforms undertaken by the Government of India and the way forward suggested by the Secretary (Coordination), Government of India. These reforms aim to modernize the existing framework, offering greater flexibility, while safeguarding the protection and welfare of workers. The proposed revisions align with the provisions of the Occupational Safety, Health, and Working Conditions Code, 2020, and aim to facilitate the ease of doing business in the state.

The following are the priorities identified for undertaking amendments under the Factories Act, 1948.

To Enhance Working Hour Flexibility: To increase the permissible daily working hours for workmen subject to regulated rest intervals and spread-over limits, thereby allowing greater operational efficiency for industrial and commercial establishments.

To Promote Inclusive Workforce Participation: To facilitate the employment of female workers during night shifts in a manner that respects their rights, dignity, and safety, and expands their access to equal economic opportunities and in accordance with judicial precedents.

To Align Labour Practices with Modern Industrial Needs: To update labour regulations in response to contemporary production demands, global competitiveness, and to maintain best labour practices.

To Ensure Worker Protection and Welfare: To mandate appropriate safeguards including rest periods, overtime compensation, safety measures, and welfare facilities for all workers, particularly those affected by extended or night-time work hours.

To Support National Economic Growth: To create a regulatory framework that balances industrial growth with labour rights, thereby contributing to sustainable economic development.

The Bill seeks to give effect to the above decisions.

**VASAMSETTI SUBASH**
Minister for Labour, Factories, Boilers and
Insurance and Medical Services

## FINANCIAL MEMORANDUM

There is no additional financial burden on the Government. The proposed Bill does not impose any additional fiscal liability on the Government. It seeks to amend provisions relating to increase employment of women in factories during night working hours, the permissible limit for overtime work, intervals of rest, and the spread-over period. These modifications pertain solely to conditions of employment and do not entail any direct or indirect financial outlay by the Government. These amendments are administrative in nature and do not impact the Government's revenue streams. Accordingly, the enactment of this Bill will not result in any financial implications for the Government. Hence there is no additional financial burden on the Government.

**VASAMSETTI SUBASH**
Minister for Labour, Factories, Boilers and
Insurance and Medical Services

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1 (2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notifications issued, which are intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provision of the Bill regarding delegated legislation is thus of normal type and mainly intended to cover matters of procedure.

**VASAMSETTI SUBASH**
Minister for Labour, Factories, Boilers and
Insurance and Medical Services

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Factories (Andhra Pradesh Amendment) Bill, 2025, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President under Article 254(2) of the Constitution of India.

**VASAMSETTI SUBASH**
Minister for Labour, Factories, Boilers and
Insurance and Medical Services

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2025, సెప్టెంబరు నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2025లోని 14వ శాసనసభ బిల్లు

**ఫ్యాక్టరీల చట్టము, 1948ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వర్తింపజేయడానికి ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

1. (1) ఈ చట్టమును ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) చట్టము, 2025 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఫ్యాక్టరీల చట్టము, 1948 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 54వ పరిచ్ఛేదములో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 54వ పరిచ్ఛేదమునకు సవరణ.

"51వ పరిచ్ఛేదపు నిబంధనకు లోబడి వయోజన కార్మికుడు ఫ్యాక్టరీలో ఏదేని ఒక రోజులో పది గంటలకు మించి పనిచేయవలసిన అవసరం లేదు లేదా అనుమతించరాదు. అయితే ముఖ్య ఇన్‌స్పెక్టర్ యొక్క ముందస్తు అనుమతికి లోబడి షిఫ్టుల మార్పును సులభతరము చేయు నిమిత్తం ఈ పరిచ్ఛేదములో నిర్ధిష్టపరచిన రోజువారి గరిష్ట పరిమితిని అధికము చేయవచ్చును".

3. ప్రధాన చట్టపు 55వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1) మరియు (2)లలో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 55వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఫ్యాక్టరీలో ప్రతిరోజు వయోజన కార్మికుల యొక్క పనిచేయు కాలావధి ఆరు గంటల కాలావధికి మించకుండా నిర్ణయించవలెను మరియు అతడు ముందుగా కనీసం అర్ధగంట విశ్రాంతి విరామం తీసుకోనిదే కార్మికుడు ఆరు గంటలకు మించి పనిచేయరాదు.

(2) వదిలివేయడమైనది.

4. ప్రధాన చట్టపు 56వ పరిచ్ఛేదములో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 56వ పరిచ్ఛేదమునకు సవరణ.

"ఫ్యాక్టరీలో వయోజన కార్మికుని యొక్క పనిచేయు కాలావధులు, 55వ పరిచ్ఛేదము క్రింద అతని యొక్క విశ్రాంతి విరామాలు కలుపుకొని సిద్ధము చేయవలెను, అవి ఏదేని రోజులో పన్నెండు గంటల విస్తృతికి మించి ఉండరాదు.

అయితే, ముఖ్య ఇన్‌స్పెక్టర్, లిఖితపూర్వకంగా నిర్ధిష్టపరచునట్టి కారణముల వలన విస్తృతిని పదమూడు గంటల వరకు పెంచవచ్చును".

5. ప్రధాన చట్టపు 59వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- — 59వ పరిచ్ఛేదమునకు సవరణ.

(1) ఒక ఫ్యాక్టరీలో కార్మికుడు ఒక రోజులో పది గంటలకు మించి లేదా వారములో నలభై ఎనిమిది గంటలకు మించి పనిచేసినప్పుడు, ఓవర్‌టైమ్ పనికి సంబంధించి, అతని యొక్క సాధారణ వేతన రేట్లకు రెట్టింపు రేటులో వేతనాలకు హక్కు కలిగి ఉంటాడు.

64వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టపు 64వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (4)లో ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

(4) ఈ పరిచ్ఛేదము క్రింద నియమములు చేయునప్పుడు, ఉప-పరిచ్ఛేదము (2)లోని ఖండము (ఎ) క్రింద మినహాయింపుకు సంబంధించి మినహా, ఓవర్‌టైమ్‌తో కలుపుకొని ఈ క్రింది పని పరిమితులను రాష్ట్ర ప్రభుత్వము అతిక్రమించరాదు.

(i) ఒక రోజులో మొత్తము పనిగంటల సంఖ్య పన్నెండుకు మించరాదు;

(ii) విశ్రాంతి కోసము విరామ సమయాలతో కలుపుకొని, విస్తృతి ఏదేని ఒక రోజులో పదమూడు గంటలకు మించరాదు;

అయితే, రాష్ట్ర ప్రభుత్వము, ఉప-పరిచ్ఛేదము (2) యొక్క ఖండము (డి)లో సూచించిన ఏదేని లేదా అన్ని కేటగిరీల కార్మికులకు సంబంధించి విహితపరచుచున్న పరిస్థితులు మరియు ఖండము (i) మరియు ఖండము (ii) ద్వారా విధించబడిన పరిమితులు, షరతులకు లోబడి చేయు నియమములు, విధులకు హాజరు కాకుండా పనికి గైరుహాజరైన సందర్భంలో తదనంతర షిఫ్ట్‌లో పూర్తిగా కాని లేదా పాక్షికంగా గాని పనిచేయడానికి షిఫ్ట్ కార్మికునికి వీలు కల్పించే క్రమంలో వర్తించవు :

(iii) ఒక వారములో ఓవర్‌టైమ్‌తో సహా మొత్తము పని గంటల సంఖ్య అరవైకి మించరాదు;

(iv) ఏదేని ఒక త్రైమాసికములో ఓవర్ టైమ్ మొత్తము గంటల సంఖ్య నూట నలభై నాలుగు (144)కు మించరాదు.

65వ పరిచ్ఛేదమునకు సవరణ.

7. ప్రధాన చట్టపు 65వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (3)లో ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

(2) అసాధారణమైన పని ఒత్తిడిని అధిగమించుటకు ఫ్యాక్టరీ లేదా ఫ్యాక్టరీలకు వీలు కల్పించుటకు మినహాయింపు అవసరమనే కారణముపై 51, 52, 54 మరియు 56 పరిచ్ఛేదములలోని ఏవేని లేదా అన్ని నిబంధనల నుంచి ఏదేని ఫ్యాక్టరీ లేదా బృందం లేదా తరగతి లేదా ఫ్యాక్టరీల వంటి వాటిలో ఎవరినైనా లేదా వయోజన కార్మికులందరిని రాష్ట్ర ప్రభుత్వము లేదా రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణకు లోబడి ముఖ్య ఇన్‌స్పెక్టర్ లిఖితపూర్వక ఉత్తరువు ద్వారా ప్రభుత్వము లేదా అతడు అవసరమని భావించినప్పుడు అట్టి పరిస్థితుల నుండి మినహాయించును.

(3) ఉప-పరిచ్ఛేదము (2) క్రింద మంజూరు చేయబడిన ఏదేని మినహాయింపు ఈ క్రింది షరతులకు లోబడి ఉండవలెను, అవేవనగా:-

(i) ఏదేని రోజులో మొత్తము పనిగంటల సంఖ్య పన్నెండుకు మించరాదు.

(ii) విశ్రాంతి కోసము విరామంతో కలుపుకొని, విస్తృతి ఏదేని ఒక రోజులో పదమూడు గంటలకు మించరాదు.

(iii) ఏదేని వారములో ఓవర్ టైమ్‌తో కలుపుకొని మొత్తము పనిగంటల సంఖ్య అరవైకి మించరాదు.

(iv) ఒక విడతలో ఏడు రోజులకు మించి ఓవర్ టైమ్ పని చేయడానికి కార్మికుని అనుమతించరాదు, త్రైమాసికములో ఓవర్ టైమ్ మొత్తము పని గంటల సంఖ్య నూటనలభై నాలుగు గంటలకు మించరాదు.

విశదీకరణ :- ఈ ఉప-పరిచ్ఛేదములోని త్రైమాసికము, 64వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (4)లో ఉన్న విధంగా, అదే అర్థమును కలిగి ఉండును.

8. ప్రధాన చట్టపు 66వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో గల ఖండము (బి)లో ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,- 66వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) (1) (బి) ఏదేని రోజులో మహిళలు ఫ్యాక్టరీలలో ఉదయం 6 గంటలకు ముందు మరియు రాత్రి సమయములో 7 గంటల తరువాత పనిచేయడానికి ఈ క్రింది షరతులకు లోబడి హక్కును కలిగివుంటారు, అవేవనగా,-

(i) మహిళా ఉద్యోగినిల యొక్క సమ్మతి తీసుకోవలెను,

(ii) ప్రసూతి ప్రయోజన చట్టము క్రింద పొందుపరచిన ప్రసూతి ప్రయోజన నిబంధనలకు విరుద్ధముగా ఏ మహిళను ఉద్యోగములో నియమించరాదు.

(iii) మహిళా ఉద్యోగిని ఆమె నివాస స్థానము నుండి తీసుకువెళ్ళడానికి మరియు వదలివేయుటకు అట్టి మహిళా ఉద్యోగికి తగినంత రవాణా సదుపాయాలు కల్పించవలెను.

(iv) మహిళా ఉద్యోగినులు ఉపయోగించే మరుగుదొడ్డి, వాష్‌రూమ్స్, త్రాగునీరు సౌకర్యం, ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు, తదితర సౌకర్యాలకు వెళ్ళే మార్గాలతో సహా పని ప్రదేశములలో తగినంత వెలుతురు ఉండవలెను మరియు పూర్తిగా సి.సి. కెమెరాల నిఘా క్రింద ఉంచవలెను.

(v) అట్టి మహిళా ఉద్యోగులు పనిచేస్తున్న పని ప్రదేశానికి సమీపంలో మరుగుదొడ్డి, వాష్‌రూమ్ మరియు త్రాగునీరు సదుపాయాలు ఉండవలెను.

(vi) సంస్థలకు వర్తించే విధంగా, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు ఉపశమనం) చట్టము, 2013 (2013లోని 14వ చట్టము)లోని నిబంధనలను పాటించవలెను.

(vii) ఆయా సమయములందు రాష్ట్ర ప్రభుత్వముచే అధిసూచించబడిన విధంగా ఏవేని ఇతర రక్షణ మరియు భద్రతా చర్యలు.

(ii) ఉప-పరిచ్ఛేదములు (2) మరియు (3)లను వదిలి వేయవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులకు భద్రత, ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని చేకూర్చాలనే ఉద్దేశ్యముతో కేంద్రం ఫ్యాక్టరీల చట్టము, 1948 అను ఒక శాసనమును చేసినది. తయారీ పద్ధతులలో మార్పులు, తయారీ ప్రాంతాల యొక్క అపాయకర స్వభావము, ఉపాధి యొక్క జన సంబంధిత నమూనాలో మార్పులు, అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్‌ఓ)/సదస్సులను ఆమోదించుట, న్యాయ సంబంధ ఉత్తరువులు, పరిశ్రమ నుండి అభ్యర్థన సులభతర వాణిజ్య విధానాన్ని సాధ్యం చేయుటకు డిఐపిపి యొక్క సిఫారసుల ఆధారంగా ఈ చట్టము అనేక సార్లు సవరించబడినది.

అమలుపరచు బాధ్యత మరియు నియంత్రణను తగ్గించే నిమిత్తము కేంద్ర ప్రభుత్వ మంత్రిమండలి సచివాలయ కార్యదర్శి (సమన్వయం) మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు చెందిన సంబంధిత శాఖల మధ్య ఒక సమావేశము జరిగింది. ఈ సమావేశములో కేంద్ర ప్రభుత్వము చేపట్టిన తాజా కార్మిక సంస్కరణలు మరియు భారత ప్రభుత్వ కార్యదర్శి (సమన్వయం) సూచించిన అభివృద్ధి మార్గమునకు అనుగుణమైన ఈ సవరణలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తన అభిప్రాయాన్ని తెలిపినది. కార్మికుల యొక్క రక్షణ మరియు సంక్షేమాన్ని పరిరక్షించే క్రమంలో విశాలమైన సరళతను అందిస్తూ ప్రస్తుతమున్న నమూనాను ఆధునీకరించుటకు ఉద్దేశింపబడినవి. వృత్తి సంబంధమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల స్మృతి, 2020 యొక్క నిబంధనలతో సమరేఖలో ఉన్న ప్రతిపాదిత పునఃపరిశీలనలు రాష్ట్రములో సులభతర వాణిజ్యమును సుగమనం చేయుటకు ఉద్దేశింపబడినవి.

ఫ్యాక్టరీల చట్టము, 1948 క్రింద సవరణలు చేపట్టడము కోసము ఈ క్రింది ప్రాధాన్యతలను గుర్తించడమయింది.

**పనిగంటలకు సరళతను అధికం చేయడం :** క్రమబద్ధీకరించబడిన విశ్రాంతి విరామాలు మరియు విస్తృతి పరిమితులకు లోబడి కార్మికులకు అనుమతించదగిన రోజువారీ పని గంటలను పెంచడం, తద్వారా పారిశ్రామిక మరియు వాణిజ్య సంస్థలకు విస్తృత నిర్వహణ సామర్థ్యాన్ని అనుమతించడం.

**సమ్మిళిత కార్మిక శక్తి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడము:** రాత్రి షిఫ్ట్‌లలో మహిళా కార్మికులకు వారి యొక్క హక్కులు, హుందాతనం మరియు భద్రతను గౌరవించే రీతిలో ఉపాధిని చేకూర్చడము మరియు న్యాయబద్ధ దృష్టాంతాలకు అనుగుణముగా సమానమైన ఆర్థిక అవకాశాల కోసం వారికి అనుసంధానతను విస్తరింపచేయడము.

**అధునాతన పారిశ్రామిక అవసరాలతో కార్మిక అభ్యాసనలను సమరేఖలోకి తీసుకురావడం:** సమకాలీన ఉత్పత్తి అభ్యర్ధనలు, ప్రపంచంతో పోటీపడగల మరియు ఉత్తమ కార్మిక అభ్యాసనలను నిర్వహించే దానికి ప్రతిగా కార్మిక చట్టాలను తాజాపరచడం.

**కార్మికులకు రక్షణ మరియు సంక్షేమాన్ని చేకూర్చటం :** కార్మికులందరికి, మరీ ముఖ్యంగా పొడిగించబడిన లేదా రాత్రి సమయం పనిగంటల ద్వారా ప్రభావితమైన వారికి విశ్రాంత కాలావధులు, ఓవర్ టైమ్‌కు నష్టపరిహారం, భద్రతా చర్యలు మరియు సంక్షేమ సదుపాయాలతో సహా తగిన విధమైన రక్షణలను తప్పనిసరి చేయడం.

**జాతీయ ఆర్థిక వృద్ధికి మద్దతీయడం :** కార్మికుల హక్కులతో పారిశ్రామిక వృద్ధిని సమతుల్యం చేసి, క్రమబద్ధం చేసే వ్యవస్థలను ఏర్పరచడం, తద్వార సుస్థిరమైన ఆర్థిక వృద్ధికి తోడ్పాటునందించడం.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలు చేయుటకు ఉద్దేశిస్తున్నది.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా
మరియు వైద్య సేవల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ప్రభుత్వంపై ఎటువంటి అదనపు ఆర్థిక భారం ఉండదు. ప్రతిపాదిత బిల్లు ప్రభుత్వంపై ఎటువంటి అదనపు ఆర్థిక భారమును విధించదు. ఫ్యాక్టరీలలో రాత్రి పనిచేసే సమయాలలో మహిళల పనిని పెంచడము, ఓవర్ టైమ్‌కు అనుమతించదగిన పరిమితి, విశ్రాంతి కొరకు విరామములు మరియు విస్తృత కాలావధికి సంబంధించిన నిబంధనలను సవరించడానికి ఇది ఉద్దేశిస్తున్నది. ఈ మార్పులు కేవలం పని పరిస్థితులకు సంబంధించినవే మరియు ప్రభుత్వంపై ఏదేని ప్రత్యక్ష లేదా పరోక్ష ఆర్థిక వ్యయాన్ని కలిగివుండవు. ఈ సవరణలు పరిపాలక స్వభావమైనవి మరియు ప్రభుత్వపు ఆదాయ మార్గాలను ప్రభావితం చేయవు. తదనుసారముగా ఈ బిల్లును చేయడం వలన ప్రభుత్వానికి ఏవిధమైన ఆర్థిక ఇబ్బందులు కలుగవు. అందువలన ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం ఉండదు.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా
మరియు వైద్య సేవల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో అందు నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనను జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా చేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినది. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా
మరియు వైద్య సేవల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఫ్యాక్టరీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు, 2025ని రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, గవర్నరు భారత సంవిధానములోని 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి కొరకు ప్రత్యేకించవలెను.

**వాసంశెట్టి సుభాష్**
కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్లు, బీమా
మరియు వైద్య సేవల శాఖ మంత్రి.

**ప్రసన్న కుమార్ సూర్యదేవర**
ప్రధాన కార్యదర్శి, శాసన వ్యవస్థ.